

# వైభవంగా పాంబండ అగ్నిగుండాల మహూత్సవాలు

## చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి,కార్య నిర్వహణ అధికారి బాల నరసయ్య

కుల్కచర్ల,ప్రజ గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం బండవెలికి చర్ల పరిధిలోని ఏకశిలా పర్వతంగా పిలువబడిన పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి వారి అగ్నిగుండాలు దేవాలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి,కార్య నిర్వహణ అధికారి బాల నరసయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి తెల్లవారుజామున కన్నుల పండుగగా శివనామస్మరణతో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజులపాటు అంగరంగ వైభవంగా స్వామివారి మహొత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ చివరిగా అగ్ని గుండాల మహొత్సవాలకు ముఖ్య అతిథులుగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.త్రేతా యుగంలో శ్రీరాముడు ఇక్కడికి వచ్చి లింగ ప్రతిష్టాపన చేశాడని వశిష్టుల వారి యొక్క నమ్మకం.ఈ లింగ దర్శనం కొరకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శోభయానంగా జరిగిన అగ్నిగుండాలను భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు.ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీలకు అతీతంగా ముఖ్యమైన నాయకులు,రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన భక్తులు,దేవాలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.




# టి యు సి ఐ జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం టియుసిఐ పాలేరు ఏరియా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం గోసు పుల్లయ్య అధ్యక్షతన శనివారం నేలకొండపల్లిలో జరిగింది. ఈ సందర్భంగా టి యు సి ఐ జిల్లా కార్యదర్శి రామయ్య మాట్లాడుతూ ఏప్రిల్ 13న, వైరాలో జరుగు టి యు సి ఐ జిల్లా ప్రథమ మహాసభల ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్మిక వర్గం అనేక పోరాటాలు చేసి హక్కులు సాధించుకుంటే కార్మిక వర్గానికి హక్కులు లేకుండా చేస్తూ పని గంటల దినాలను పెంచుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం వాటిని కార్పోరేటర్లకి బహుళజాతి సంస్థలకి అనుకూలంగా కార్మిక చట్టాలను మారుస్తూ కార్మికులను బానిసలుగా మార్చే 29 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మారుస్తున్నారు.దీనివలన కార్మిక వర్గం అత్యంత ప్రమాదకరమైనటువంటి ప్రమాదకరమైన పరిస్థితిలు ఎదుర్కోబోతోంది. ఇలాంటి పరిస్థితుల్లో సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను సవాళ్లను చేస్తూ టియుసిఏ ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ పోరాడుతుంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు కార్మిక చట్టాలు సవరణ ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అదేవిధంగా కార్మికుల పక్షపాతిగా నిరంతరంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ అంగన్వాడి హమాలీ భవన నిర్మాణ రంగం మిషన్ భగీరథ మోటార్ సింగరేణి గ్రామపంచాయతీ తదితర కార్మిక వర్గం కోసం నిరంతరం టి యు సి ఐ పోరాడుతుంది ఈ మహాసభలు కార్మిక వర్గానికి పోరాట స్ఫూర్తినిస్తుందని ఈ మహాసభలను జయప్రదం చేయటం కోసం కార్మిక కార్మిక వర్గం అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ పాలేర్ ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు నాయకులు శీలం లెనిన్ ఎడ్లపల్లి ఉపేందర్ గొడుగు విజయ్ కత్తులబిక్షం. తదితరులు పాల్గొన్నారు..



# ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించాలి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఆశయ సాధనకు కృషి చేయాలని నిజామాబాద్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అడ్ హక్ కమిటీ సభ్యులు సోమ నారాయణరెడ్డి అన్నారు.శనివారం రాయికల్ పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ జెండా ఆవిష్కరించి తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.అనంతరం స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీని పెట్టిన తొమ్మిది నెలల కాలంలోనే అధికారంలోకి రావడం జరిగిందని కొనియాడారు. రెండు రూపాయలకు కిలో బియ్యం,గృహ నిర్మాణాలు, జనతా వస్త్రాలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.నేటికీ నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల హృదయాలలో స్థిర స్థాయిగా నిలిచి ఉన్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మోర గణేష్, బొల్లారం రాజేశం, గోనె భూమేశ్వర్,నామని లక్ష్మీ నర్సయ్య, మహమ్మద్ సాహెబ్ హుస్సేన్, కల్లెడ రాజారెడ్డి,ఎండి మున్వర్, సిహెచ్ కాశీరాం,బద్దం శేఖర్, యూనిస్ ఖాన్, కొత్తపెల్లి హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

ప్రజా గొంతుక, చౌడాపూర్:మండల పరిధిలోని విరాపూర్ గ్రామం లో శనివారం రోజున పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరుల కోసం కొవ్వూరి చంద్రశేఖర్ రెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరు సోదరభావంతో మెలగాలన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో తన వంతుగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహాలు తినిపించి దీక్ష విడిపించారు.సర్వమత సారం ఒక్కటేనని మంచులంతా సోదర భావంతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో కాజ మియా,మైనుద్దీన్, ఇంతియాజ్అలీ, నిరంజన్, ఏజాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్చందుర్తి మండలంలోని జోగాపూర్ గ్రామానికి చెందిన మహేందర్ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా శనివారం దుబాయ్ ఫోర్స్ 10 కంపెనీ గ్రూపు సభ్యులు కలిసి జమ చేసిన రూ.10,500 లను రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన తోకల రవీందర్ మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దుబాయిలో మహేందర్ మేము ఒకే కంపెనీలో పనిచేసే వారమని,దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని,వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కష్టాల్లో ఉన్న దుబాయ్ ఫోర్స్ 10 కంపెనీ గ్రూపు సభ్యుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు.


# ప్రజలందరికీ విశ్వా వసు నామ తెలుగు సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు



ప్రజా గొంతుక న్యూస్,(మార్చి29) సూర్యాపేట: ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలు ఆయుర్ ఆరోగ్యాలతో ఉండాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉమ్మడి నల్లగొండ అర్చక ఉద్యోగ ఐక్య కార్యాచరణ సమితి జిల్లా అధ్యక్షులు వలివేటి వీరభద్ర శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు ఉగాది విశ్వా వసు నామ తెలుగు సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. చైత్ర శుద్ధ పాడ్యమినాడు ఈ పర్వదినాన్ని ఘనంగా జరుపుకుంటారు. ఉగాది పచ్చడి లో తీపి, పులుపు, కారం, ఉప్పు, వగరు,చేదు, ల సమ్మేళనం ఎంతో తెలుగు సంవత్సర ఉగాది విశిష్టతని తెలియజేస్తుందిని అన్నారు

# గోదావరిఖనిలో హాస్పిటల్ లను ఆకస్మికంగా తనిఖీ

## చేసినడాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి, డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి గోదావరిఖని లో మార్కండేయ కాలనీలోని రెండు ప్రముఖ హాస్పిటల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం తనిఖీ చేసిన వాటిలో ఒక హాస్పటల్ సెల్లార్ లో వున్నది కావున వారికి రెన్యూవల్ చేయమన్నారు. గతంలో ఎలా అనుమతి పొందారు అని దిగ్భ్రాంతి చెందారు. ఇది లోకల్ బాడీ చట్టముకు వ్యతిరేకం. సెల్లార్ లో నుండి మార్చుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒక హాస్పిటల్ లో రిజిస్టర్ అయిన డాక్టర్ లేదు, కన్సల్టెంట్ డాక్టర్ వున్నాడు అని అన్నారు. బెడ్ కు బెడ్ కు మధ్య కనీస దూరం పాటించడం లేదు. ఈ హాస్పిటల్ అపరి శుభ్రంగా వున్నది. ఇక్కడికి వచ్చే రోగులు ఈ అపరిశుభ్ర వాతావరణం వలన ఇంకా అనారోగ్యానికి గురి అయ్యే అవకాశాలు ఉన్నాయని, వీటిని సహించమని అన్నారు. కనీసం రోగుల వివరములను నమోదు చేసే కేసు షీట్ లు పూర్తిగా నింపడం లేదు అని అన్నారు. అట్టి వాటికి నోటీసులు ఇస్తాం అని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,, ప్రైవేటు ఆసుపత్రులు ప్రైస్ లిస్ట్ ప్రకారం మాత్రమే ఫీజు తీసుకోవాలి అని అన్నారు. అగ్నిమాపక చర్యలో భాగంగా ఫైర్ ఎక్స్టింగ్ షర్ లను గోడకు బిగించాలి. బయో మెడికల్ వేస్టేజ్ ను ప్రాపర్ గా డిస్పోజ్ చేయాలి అని అన్నారు. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ సర్టిఫికెట్, ఫైర్ సర్టిఫికెట్, డాక్టర్ ల పేర్లు, సమయం, ఆసుపత్రిలో అందించే సేవల వివరాల బోర్డును రిసిప్షన్ కౌంటర్ ఏరియాలో ప్రదర్శించాలి అని అన్నారు. అలాగే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం ఇతర నిబంధనలు పాటించాలి అని అన్నారు లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తల్లిని మించిన దైవం లేదు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల నారాయణ హైస్కూల్ లో శనివారం అమ్మకు వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లులకు పాద పూజ చేశారు.అనంతరం ఏజీఎం రమేష్ రెడ్డి మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నతంగా ఎదగాలని అన్నారు.తల్లులను గౌరవించడం, ప్రేమించడం మన ధర్మమని అన్నారు.బిడ్డలపై తల్లి ప్రేమ అపారమైనదని, ఆ ప్రేమకు ఎవరు సాటి రారని అన్నారు. సమాజంలో పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో తల్లుల పాత్ర ప్రధానమైనదని అన్నారు.నేటి ఆధునిక యుగంలో విద్యార్థులకు అమ్మ గొప్పతనం, వారి నిస్వార్థమైన ప్రేమ, సేవలు,త్యాగం తెలియాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.తమ పాఠశాలలో నైతిక విలువలతో కూడిన విద్యా బోధనను విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుష్పలత, శ్వేత, వైస్ ప్రిన్సిపాల్ వైష్ణవి,నాగరాజు, సుమన్, ఏవో రహీమోద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన అల్వాల ఎల్లయ్య



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం మండల ప్రజలకు ఉగాది పర్వదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆల్వాల ఎల్లయ్య శనివారం విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ. కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నెలకొని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. తెలుగు సంవత్సరాది అయిన ఉగాది మన సంప్రదాయాలను, సంస్కృతిని ప్రతిబింబించేది మాత్రమే కాకుండా, నూతన ఆశలు, కొత్త లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే అద్భుతమైన శుభదినమని అన్నారు. ఉగాది పచ్చడి మాదిరిగా జీవితం కూడా చేదు, తీపి, కారం, వగరు, పులుపు, ఉప్పు రుచులతో కూడి ఉంటుందని, సమస్యలను సమర్థంగా ఎదుర్కొంటూ విజయపథంలో ముందుకు సాగాలని ప్రజలను కోరుకున్నారు ఈ సంవత్సరం అంతా మంచి కలుగాలని అభిలాషించారు.



# మండల ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు...

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ,యూత్అధ్యక్షుడు ఎద్దు హరీష్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి తరపున బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి , మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ లు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఉగాది పండుగను వైభవంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని కోరుకున్నారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ విశ్వావసు సంవత్సరంలో ప్రతీ ఇంట్లో ఆయురోగ్యాలు, సిరి సంపదలు, ఆనందాలు నిండాలని ఆక్షాంక్షించారు. రాష్ట్రం సర్వతో ముఖి సుబిక్షంగా ఉండాలని, పల్లెలు, పట్టణాలు కళకళలాడాలని తెలుగు సంస్కృతి సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలన్నారు. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరూ సంప్రదాయబద్ధంగా ఉగాది పండుగను జరుపుకోవాలని వారు కోరారు.

# ప్రజలకు, కార్యకర్తలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం తెలుగు సంవత్సరాది(ఉగాది) పర్వదినాన్ని పురస్కరించుకుని బచ్చన్నపేట, చేర్యాల, కొమరవెల్లి, దూల్మిట, నర్మెట, తరిగొప్పుల మండలల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి తరపున చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న శుభాకాంక్షలు తెలియజేశారు .విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని, ప్రజలు సుబిక్షంగా ఉండాలని, పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని, మన సంస్కృతీ సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలనిఆకాంక్షించారు. శ్రీ విశ్వావసు సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని అభిలషించారు. ప్రతి ఇంట్లో, ప్రతి ఒక్కరూ ఉగాది పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.